విశాల భారతి

# పబ్లిక్ వాయిస్

vishaalabharathi.in
instagram.com / vishaalabharathi
twitter.com / vishaalabharathi
facebook.com / vishaalabharathi

సోమవారం 9, డిసెంబర్ 2024






## కార్యసాధకులు.. సాధన సమితి నాయకులు

మల్లంపల్లి మండల సాధన సమితి నాయకులు వినుత్న కార్యాక్రమాలతో ఉద్యమాన్ని కొత్త పుంతాలు తొక్కించారు. అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని మండల ఆకాంక్షను తెలియచేసే విధంగా కార్యక్రమాలు చేపట్టారు. గత ప్రభుత్వ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు 2019 ములుగు ప్రజా ఆశీర్వాద సభలో మల్లంపల్లిని మండలంగా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఎందుకు మండలంగా ఏర్పాడాలి అనే అంశం, మండలం ప్రయోజనాలను సామాన్య జనానికి అర్ధమయ్యేలా చెయ్యడంలో మండల అంశం పార్టీలకు సైతం రాజకీయ అవసరంగా మార్చడంలో, ప్రభుత్వానికి మండల ఆకాంక్షను బలంగా తెలియజేసే విధంగా సాహసోపేతమైన ఉద్యమ కార్యక్రమాలను అవలంభించడంలో గోల్కొండ రాజు టీమ్ వినూత్న కార్యక్రమాలను నిర్వహించింది.

## ఉద్యమానికి ఊపిరి పోసిన సాధన సమితి

జులై 26 2022న బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్తగా ఏర్పడిన మండలాల జాబితాను విడుదల చేసినప్పుడు ఆ జాబితాలో మల్లంపల్లి పేరు లేకపోవడంతో సాధన సమితి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చెపట్టింది. సాధన సమితి నాయకులు పెట్రోల్ పోసుకొని ఆత్మహతికి పాల్పడ్డారు. ప్రాణాలు సైతం పణంగా పెట్టి చేస్తున్న సాధన సమితి ఉద్యమానికి మల్లంపల్లి ప్రజల మద్దతుతో పాటు చుట్టు పది గ్రామ పంచాయతీల నాయకుల కలయికతో యుద్ధం ఇంకా మిగిలే ఉంది అనే శీర్షికలో ఉద్యమ శిబిరాన్ని ఏర్పాటు చేసి 100 రోజులు నిరంతరంగా అనేక రూపాలలో మండల ఆకాంక్షను తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి మంత్రికి ఎదురైన ప్రతి ఎమ్మెల్యేకు వినతి పత్రాలు ఇవ్వడమే కాకుండా, రాస్తారోకోలు ధర్నాలు ర్యాలీలు వంట వార్పుతోపాటు కలెక్టరేట్ ముట్టడి అసెంబ్లీ ముట్టడి, వ్యూహాత్మాకమైన ఎత్తుగడలతో ఎదురు వచ్చిన ప్రతి సందర్భాన్ని మండలం కోసం అందిపుచ్చుకొని ఉద్యమ కార్యక్రమాలు చేపట్టారు. ఒకింత సాధన సమితి నాయకుల ఆశయం, ప్రతి ఆలోచన, వ్యక్తిగత జీవితాంగా అన్వయించుకున్నారు. మండ లం కోసమే కేటాయించారు.

## మంత్రి సీతక్క కృషి అభినందనీయం

టిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్న సీతక్క సాధన సమితి ఉద్యమానికి పూర్తి మద్దతు ఇవ్వడమే కాకుండా అసెంబ్లీలో సైతం గొంతెత్తి ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రస్తుతం మంత్రి హోదాలో ఉన్న సీతక్క అదే స్థాయిలో ప్రైమరీ గెజిట్లో ఉన్న సమస్యలన్నీ పరిష్కరించి మండలాన్ని ఏర్పాటు చేయడంతో మల్లంపల్లి ప్రజలందరూ హర్షం వ్యక్తం చేశారు.

> ఉద్యమాలకు పెట్టింది పేరుగా మల్లంపల్లి మారిపోయింది. నాడు తెలంగాణ ఉద్యమ సమయంలోనూ, నేడు మల్లంపల్లి మండలం ఏర్పాటు కోసం ఎంతో మంది మేధావులు, కవులు, యువత నడుంబిగించి ఉద్యమాన్ని తార స్థాయికి తీసుకెళ్లారు. మల్లంపల్లి మండలంగా ఏర్పాటయ్యే వరకు విశ్రమించని యోధుడిలా గోల్కొండ రాజు ముందు తరాల యువతకు స్పూర్తిదాయకంగా నిలవనున్నారు.



## ఉద్యమాల గడ్డ.. మల్లంపల్లి అడ్డ

తెలంగాణ ఉద్యమ సమయంలోనూ, అలాగే ములుగు జిల్లా మల్లంపల్లి మండలం ఏర్పాటు కోసం 2014 నుండి గత మాజీ సర్పంచ్ గోల్కొండ రవి అలాగే చందకుమార్ ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉవ్వెత్తున లేచాయి. తెలంగాణ ఉద్యమంతో ఉద్యమ ప్రస్థానాన్ని పునికి పుచ్చుకున్న స్థానిక యువకులు మల్లంపల్లి మండల సాధన సమితి పేరుతో గోల్కొండ రాజు అధ్యక్షతన కమిటీగా ఏర్పడి మండల ఏర్పాటు కోసం పోరాటాన్ని ఉధృతం చేశారు.నాటి నుంచి నేటి వరకు ఉద్యమాలకు పెట్టింది పేరుల మల్లంపల్లి మారిపోయింది.



# మండలం సాధించిన ఘనులు సాధన సమితి యువకులు

- సీతక్క స్పూర్తి, కుసుమ జగదీష్ ఆశయ సాధనకై మండలం కోసం యువకుల పోరు
- సాధన సమితి పేరుతో జనంలోకి..
- ఇచ్చిన మాట కోసం మండలం ఏర్పాటు చేసిన సీతక్క
- ప్రజల ఆకాంక్ష మేరకే అంటూ ప్రకటన
- భవిష్యత్ తరాలకు స్పూర్తిదాయకం మల్లంపల్లి
- యువతకు ఆదర్శం గోల్కొండ రాజు

## ప్రజా గర్భం నుండి పుట్టెనొకడు ప్రజా నాల్క మీద పలుకయ్యినాడు

ఆకాశం నుండి రాలిపడడు. భూమి పొరల చీల్చుకురాడు. ప్రజాగర్భం నుండే పురుడోసుకొని పుడతాడొకడు. ప్రజల భాదను కన్న బిడ్డై పసిగడతాడు. వారి క్షేమాన్ని కోరి చీకట్లో వుండి వెలుగును కురిపిస్తాడు. వారికి అండగా నిజాయితీతో నిలబడతాడు. అతనే నిజమైన ప్రజా నాయకుడు. అతనే చరిత్ర పేజీల్లో నిలిచిపోతాడు.అలాంటి ప్రజానాయకుల్లో నిలిచిన నేటితరం యువ నాయకుడు గోల్కొండ రాజు. మల్లంపల్లి మండలాన్ని సాధించిన సైనికుడు.

చుట్టూ అడవి, గుట్టలు, శ్రమజీవులు, తరగని సంపద కల్గిన ఊరు మల్లంపల్లి. భిన్న రాజకీయాలు కల్గిన ఊరు మల్లంపల్లి. ఆ ఊరిలో పుట్టి, పాఠశాల నుండే ఆదర్శ భావాలు కల్గిన విద్యార్థి గోల్కొండ రాజు. కాలేజి విద్య అభ్యసిస్తున్న రోజుల నుండే ప్రశ్న జవాబుల కోసం మాత్రమే పుస్తకాలు చదవకుండా దానిలో సారాన్ని అర్థం చేసుకున్నాడు. తోటి మిత్రులతో, అధ్యాపకులతో, విద్యా, సాహితీ వేత్తలతో నిత్యం చర్చల్లో వుండేవాడు. ఊరికి, ఊరి ప్రజలకు చేతనైన సాయం చేయాలనుకునేవాడు.

అందుకే తెలంగాణ ఉద్యమంలో తన పాత్రను నిర్వర్తించాడు. కానీ రాష్ట్రమొచ్చి పదేండ్లు దాటినా మారని తన ఊరును చూసి వేదనపడ్డాడు. తోటి మిత్రులతో భాదను పంచుకున్నాడు. ఊరి సంపద ఎలా ప్రజలకు దక్కకుండా పోతుందో వివరించాడు. అలా ఒక్కొక్కరిని పోగేసి పోరు మంటలు రగిలించాడు. అనేక చర్చోపచర్చలు చేసిన తర్వాత ఒకే లక్ష్యం కల్గిన మిత్రులతో మల్లంపల్లి మండల సాధన సమితి ఏర్పాటు చేసి అధ్యక్షుడు అయ్యాడు. ఆయన ఆధ్వర్యంలో మండల సాధన దిశగా ఎన్నో వినూత్న పోరాటాలు నడిచాయి.ఆ క్రమంలో ఎన్నో సూటి పోటు మాటలు పడ్డాడు.అయినా నాకెందుకులే అనుకోకుండా మండలం తెచ్చేదాక మడమ తిప్పేది లేదనుకున్నాడు. ఒకానొక సందర్భంలో తన్ను తాను త్యాగం చేసుకోవడానికి కూడా వెనుకాడకుండా రాజు, కొందరు మిత్రులు పెట్రోల్ పోసుకొని ఆత్మాహుతికి సిద్ధపడ్డారు. అంతటి తెగింపు వుంది కాబట్టే ప్రజల హృదయాల్లో నిలిచిపోయాడు.

మల్లంపల్లి మండల సాధన సమితి ఆధ్వర్యంలో రిలే దీక్షలు నడిపించడంలో రాజు పాత్ర మరువలేనిది. ఆ దీక్షలు విఫలం చేయాలని ఎన్ని కుట్రలు జరిగినా యువతను చెదిరిపోకుండా కాపాడుకొని ఒకే తాటిపై ధైర్యంగా నడిపించాడు. మండలం ఏర్పాటుకు మల్లంపల్లి పరిధిలోని పల్లెలకు సాధన సమితి మిత్రులతో వెళ్లి అక్కడి సర్పంచ్, పెద్దమనుషులను కలిసి మండల ఉద్యమ తీవ్రతను తగిలించాడు. అధికార ప్రతిపక్ష నేతల్ని కలిశాడు. విన్నవించారు. మరో పక్క హెచ్చరించారు. తన వ్యక్తిగత జీవితాన్ని కోల్పోయినా ఎక్కడా పోరాటం ఆపలేదు.

గత ప్రభుత్వం ఓడింది. ప్రజల అండతో సీతక్క మళ్ళీ గెలిచింది. మల్లంపల్లి మండలం అయింది. ప్రజలు గెలిచారు. గోల్కొండ రాజు మండలం సాధించిన ప్రజా నాయకుడిగా మల్లంపల్లి చరిత్ర పేజీల్లో లిఖించబడ్డాడు. యువతరమా దేశానికి కండ్లు నీవే కాళ్ళు నీవే అని చెరబండరాజు రాసుకున్న పదాలను నిజం చేసి చూపాడు..


**- అమృత రాజు**
డీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు,
తెలంగాణ యువ కవి, రచయిత